RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 164 | బుధవారం 28 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# చైనా చొరబాటు అంటూ తప్పుడు ప్రచారం..

## కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి: కిరణ్ రిజిజు





అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా చొరబడిందంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. చైనా వాహనాలు భారత భూభాగంలోకి ప్రవేశించాయని, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై చైనా నియంత్రణ సాధించిందని, సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న భారత సైనికులకు అవసరమైన సరఫరాలు అందడం లేదని సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు ప్రచారంలోకి వచ్చాయి. ఆ వీడియోలను కాంగ్రెస్ అధికార ప్రతినిధి రీతూ చౌధురి తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ వీడియోలు నిజమైనవి కావని భారత సైన్యం తేల్చి చెప్పింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను చైనా స్వాధీనం చేసుకుందని సీనియర్ సైనిక అధికారి లెఫ్టినెంట్ జనరల్ గిరీష్ కాళియా చెప్పినట్లు ప్రచారమైన వీడియోను భారత సైన్యం ఖండించింది.



ఖైదీలు పారిపోతుంటే ఏం

## చేస్తున్నారు?.. విజయ్‌ను నిలదీసిన స్టాలిన్

తమిళనాడులో జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్న ఘటనలపై డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు. డ్రగ్స్ కేసు నేపథ్యంలో అధికార టీవీకే పార్టీని 'బ్రేకింగ్ బ్యాడ్ పార్టీ' గా ఆయన అభివర్ణించారు. జైలు నుంచి ఖైదీలు పరారవుతున్న ఘటనల నేపథ్యంలో 'బ్రేకింగ్ బ్యాడ్' తర్వాత ఇప్పుడు తమిళనాడులో 'ప్రిజన్ బ్రేక్' (జైళ్ల నుంచి ఖైదీలు పారిపోవడం) మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన తమిళంలో ట్వీట్ చేశారు. 2



గార్డును కొట్టి జైలు నుంచి

## 17 మంది ఖైదీల పరార్.. తమిళనాడులో ఘటన

సెక్యూరిటీ గార్డును కొట్టి 17 మంది ఖైదీలు జైలు నుంచి సినీ ఫక్కీలో పరారయ్యారు. తమిళనాడులోని తేని జిల్లా అండిపట్టి సమీపంలోని తెక్కంపట్టి సబ్ జైలులో సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైదీలు తమకు గాయాలైనట్లు నటించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు వారి వద్దకు వెళ్లగా.. ఖైదీలు ఆ గార్డును కొట్టి పరారయ్యారు. ఖైదీలను లింగం, రాజా సింగధర్, కరప్పుసామి, సిలంబరసన్, తిరుపతి, మెంజిసుందరం, శబరి, పోన్ ముత్తు, నిజంత్, కార్తీక్ రాజా, ముగిలన్, సెల్వ, తరుణ్, రాజ్ కుమార్, ప్రవీణ్, ముత్తు ఇళంగో, రాజువిన్‌గా గుర్తించారు. 2



దక్షిణ తమిళనాడులో

## తుఫాను బీభత్సం

బంగాళాఖాతంలో ఏర్పడిన ఆర్నబ్ తుఫాను ప్రభావంతో దక్షిణ తమిళనాడును వర్షాలు ముంచెత్తాయి. గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. కోయంబత్తూరు, నీలగిరి, దిండుగల్, కళ్లకుర్చి, మైలాడుదుర్రై, రామనాథపురం జిల్లాల్లో భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది.

తెలంగాణలో 1.90 లక్షల మంది

## మహిళలకు కుట్టు మిషన్లు: పొన్నం ప్రభాకర్



బీసీ సంక్షేమ శాఖ, విద్యా నిధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు (మంగళవారం) సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. 38 బీసీ ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. డిసెంబర్ 9న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీకి కార్యాచరణ చేపట్టాలని, కుట్టు మిషన్ల పథకానికి 4.80 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 2



## అర్ణబ్ తుపాను ప్రభావం: పలు రైళ్లు రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను ప్రభావంతో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. తుపాను కారణంగా ప్రయాణికుల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. 2

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు

## తరలించాలంటూ ఈటల మహా పాదయాత్ర ప్రారంభం



: జవహర్ నగర్ డంపింగ్ యార్డును తరలించాలంటూ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన మహాపాదయాత్ర ప్రారంభమైంది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో పాదయాత్ర సాగనుంది. జవహర్ నగర్ డంపింగ్ యార్డు తరలింపుపై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ పాదయాత్రను మొదలుపెట్టారు. ఈరోజు ఏదులాబాద్ నుంచి మొదలై నాలుగో రోజు జవహర్ నగర్‌లో ముగియనుంది. 2

బడులు పెట్టి చేతులు

## దులుపుకొంటే సరిపోదు..

ఖమ్మం జిల్లాలో ఐదేళ్ల చిన్నారి ధనశ్రీ మృతి ఘటనపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో పిల్లలకు సరైన వసతులు, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. పిల్లల విద్య, భద్రత విషయంలో ప్రభుత్వానికి అవసరమైన నిబద్ధత కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా కేవీపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో విషకీటకం కుట్టడంతో ఐదేళ్ల ధనశ్రీ మృతి చెందిన ఘటనపై మురళి 'ఎక్స్' వేదికగా స్పందించారు.

2



తెలంగాణ సీనియర్

## ఐఏఎస్ కీలక నిర్ణయం.. వీఆర్ఎస్‌కు దరఖాస్తు

2



# చైనా చొరబాటు అంటూ తప్పుడు ప్రచారం..

## కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి: కిరణ్ రిజిజు



ఇంటర్నెట్ డెస్క్:

అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా చొరబడిందంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. చైనా వాహనాలు భారత భూభాగంలోకి ప్రవేశించాయని, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై చైనా నియంత్రణ సాధించిందని, సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న భారత సైనికులకు అవసరమైన సరఫరాలు అందడం లేదని సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు ప్రచారంలోకి వచ్చాయి. ఆ వీడియోలను కాంగ్రెస్ అధికార ప్రతినిధి రీతూ చౌధురి తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ వీడియోలు నిజమైనవి కావని భారత సైన్యం తేల్చి చెప్పింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను చైనా స్వాధీనం చేసుకుందని సీనియర్ సైనిక అధికారి లెఫ్టినెంట్ జనరల్ గిరీష్ కాళియా చెప్పినట్లు ప్రచారమైన వీడియోను భారత సైన్యం ఖండించింది. ఆ వీడియోను ఏఐ సాయంతో మార్పులు చేసి రూపొందించినట్లు స్పష్టం చేసింది. గతంలో జరిగిన మీడియా సమావేశానికి సంబంధించిన దృశ్యాలకు తప్పుడు వ్యాఖ్యలను జోడించినట్లు వెల్లడించింది. అలాగే, చైనా వాహనాలు భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాయని పేర్కొంటూ జరిగిన ప్రచారంపై కూడా సైన్యం వివరణ ఇచ్చింది. సిక్కింలోని నాథు లా వద్ద అనుమతితో జరిగే సరిహద్దు వాణిజ్యానికి సంబంధించిన వాహనాల దృశ్యాలను తప్పుదోవ పట్టించే విధంగా చూపించినట్లు తెలిపింది. సున్నితమైన సరిహద్దు అంశాలపై నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో అనవసర ఆందోళన ఏర్పడుతుందని, ఇలాంటి చర్యల వల్ల సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికుల మనోధైర్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని కిరణ్ రిజుజు అన్నారు. సరిగ్గా నిర్ధారించుకోకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనే తపనతో తప్పుడు వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఖైదీలు పారిపోతుంటే ఏం చేస్తున్నారు?.. విజయ్‌ను నిలదీసిన స్టాలిన్

ఇంటర్నెట్ డెస్క్:

తమిళనాడులో జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్న ఘటనలపై డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు. డ్రగ్స్ కేసు నేపథ్యంలో అధికార టీవీకే పార్టీని 'బ్రేకింగ్ బ్యాడ్ పార్టీ' గా ఆయన అభివర్ణించారు. జైలు నుంచి ఖైదీలు పరారవుతున్న ఘటనల నేపథ్యంలో 'బ్రేకింగ్ బ్యాడ్' తర్వాత ఇప్పుడు తమిళనాడులో 'ప్రిజన్ బ్రేక్' (జైళ్ల నుంచి ఖైదీలు పారిపోవడం) మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన తమిళంలో ట్వీట్ చేశారు. కాగా.. తేని జిల్లాలోని తెక్కడంపట్టి సబ్ జైలు నుంచి సోమవారం 17 మంది విచారణ ఖైదీలు పరారయ్యారు. దీనికి కొద్ది రోజుల ముందే చెన్నై శివార్లలోని పుళల్ జైలు నుంచి ఇద్దరు ఖైదీలు తప్పించుకుని పోయారు. ఈ ఘటనలపై మంగళవారం స్టాలిన్ స్పందించారు. బెయిల్‌పై విడుదలైన వారిపైనే నిఘా లేదనుకున్నానని, ఇప్పుడు జైళ్లలో ఉన్న ఖైదీలు కూడా తప్పించుకునే పరిస్థితి నెలకొందని ఆయన విమర్శించారు. 1995 తర్వాత ఇంత పెద్ద స్థాయిలో ఖైదీలు పరారవడం ఇదే మొదటిదని పేర్కొన్నారు. విజయ్ ప్రభుత్వంపై ఏమీ చేయలేకపోతోందని ఎద్దేవా చేశారు. కాగా.. తమిళనాడు హోం శాఖ ముఖ్యమంత్రి విజయ్ పరిధిలో ఉంది.

**తప్పించుకున్న ఖైదీలు విజయ్ ఫ్యాన్సా?**

మరో డీఎంకే నేత ఇళంగోవన్ కూడా విజయ్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. జైళ్ల నుంచి తప్పించుకున్న ఖైదీలు సీఎం విజయ్ అభిమానులా అని ప్రశ్నించారు. 'పారిపోయిన వారు ఎవరో మనం చెక్ చేయాలి. తప్పించుకున్న ఖైదీలు విజయ్ ఫ్యాన్సా లేక టీవీకేకు చెందిన వారా అన్నది తేల్చాలి' అని ఇళంగోవన్ వ్యాఖ్యానించారు. ఖైదీల పరారీపై అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిస్వామి కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుళల్ జైలు నుంచి ఖైదీలు పారిపోయిన తర్వాత ప్రభుత్వం అలాగే నిర్లక్ష్యంగా ఉందని ఆయన ఆరోపించారు.

## గార్డును కొట్టి జైలు నుంచి 17 మంది ఖైదీల పరార్.. తమిళనాడులో ఘటన

ఇంటర్నెట్ డెస్క్:

సెక్యూరిటీ గార్డును కొట్టి 17 మంది ఖైదీలు జైలు నుంచి సినీ ఫక్కీలో పరారయ్యారు. తమిళనాడులోని తేని జిల్లా అండిపట్టి సమీపంలోని తెక్కంపట్టి సబ్ జైలులో సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైదీలు తమకు గాయాలైనట్లు నటించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు వారి వద్దకు వెళ్లగా.. ఖైదీలు ఆ గార్డును కొట్టి పరారయ్యారు. ఖైదీలను లింగం, రాజా సింగధర్, కరప్పుసామి, సిలంబరసన్, తిరుపతి, మెంజిసుందరం, శబరి, పోన్ ముత్తు, నిజంత్, కార్తీక్ రాజా, ముగిలన్, సెల్వ, తరుణ్, రాజ్ కుమార్, ప్రవీణ్, ముత్తు ఇళంగో, రాజువిన్‌గా గుర్తించారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. అలాగే, ఈ ఘటనపై తమిళనాడు పోలీసులు కేసు నమోదు చేశారు.పారిపోయిన ఖైదీల్లో నలుగురిని ఇప్పటికే పట్టుకుని కస్టడీలోకి తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని చెక్‌పాయింట్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. వాహనాలను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. తేనికి పొరుగున ఉన్న జిల్లాల్లో నిఘాను పెంచారు. విలుప్పురం జిల్లాలో తీవ్రంగా నిఘా పెట్టారు. ఖైదీల్లో చాలా మంది విలుప్పురం జిల్లాకు చెందిన వారిగా భావిస్తున్నారు. ఖైదీలు ఎలా తప్పించుకున్నారన్న దానిపై దర్యాప్తు ప్రారంభించామని దిండిగుల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.జయకుమార్ తెలిపారు. భద్రతా లోపం ఏమైనా ఉందా అని అనుమానిస్తున్నామని, దానిపైనా దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఖైదీల పరారీకి బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## దక్షిణ తమిళనాడులో తుఫాను బీభత్సం

చెన్నై,

బంగాళాఖాతంలో ఏర్పడిన ఆర్నబ్ తుఫాను ప్రభావంతో దక్షిణ తమిళనాడును వర్షాలు ముంచెత్తాయి. గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. కోయంబత్తూరు, నీలగిరి, దిండుగల్, కళ్లకుర్చి, మైలాడుదురై, రామనాథపురం జిల్లాల్లో భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. కోయంబత్తూరులోని పలు లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరగా, ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక పర్యాటక ప్రాంతమైన నీలగిరి జిల్లాలో భారీ వర్షాల వల్ల 65 చోట్ల మట్టిచరియలు విరిగిపడ్డాయి. దీంతో పలు మార్గాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఊటీకొండ రైలు మార్గంపైనా బండరాళ్లు పడడంతో రైలు సర్వీసును ఈ నెల 29వ తేదీ వరకు నిలిపేశారు. ఇక దిండుగల్ జిల్లా కొడైకెనాల్ పర్యాటక ప్రాంతంలోనూ మూడు రోజులుగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షానికి తోడు ఘాట్ రోడ్డులో మట్టిచరియలు, రాళ్లు విరిగిపడడంతో వాహనాల రాకపోకల్ని పూర్తిగా నిలిపివేశారు. వందలాది వృక్షాలు నేలకూలడంతో పలు చోట్ల విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. భారీ వర్షాల వల్ల గోడలు కూలి, నీటి గుంటల్లో మునిగి, విద్యుదాఘాతానికి గురై రాష్ట్రంలో 14 మంది మృతి చెందినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కేఏ సెంగోట్టయ్యన్ ప్రకటించారు. ఒక్క దిండుగల్ జిల్లాలోనే ఆరుగురు మరణించినట్టు తెలిపారు.

## తెలంగాణలో 1.90 లక్షల మంది మహిళలకు కుట్టు మిషన్లు: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,

బీసీ సంక్షేమ శాఖ, విద్యా నిధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు (మంగళవారం) సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. 38 బీసీ ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. డిసెంబర్ 9న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీకి కార్యాచరణ చేపట్టాలని, కుట్టు మిషన్ల పథకానికి 4.80 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.తెలంగాణలోని 327 గురుకులాల్లో 26 పాఠశాలలకే సొంత భవనాలు ఉన్నాయని, మిగిలిన 301 గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. గురుకులాలకు అవసరమైన స్థలాల సేకరణను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిళ్లలో సంస్కరణలు, ఉద్యోగాలే లక్ష్యంగా నాణ్యమైన శిక్షణ అందించాలన్నారు. బీసీలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. బీసీ వితంతువులు, ఒంటరి మహిళలకు నైపుణ్య శిక్షణపై ప్రత్యేక కమిటీని నియమించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆధునిక ధోబీఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు.

## జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలించాలంటూ ఈటల మహాపాదయాత్ర ప్రారంభం

హైదరాబాద్,

: జవహర్ నగర్ డంపింగ్ యార్డును తరలించాలంటూ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన మహాపాదయాత్ర ప్రారంభమైంది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో పాదయాత్ర సాగనుంది. జవహర్ నగర్ డంపింగ్ యార్డు తరలింపుపై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ పాదయాత్రను మొదలుపెట్టారు. ఈరోజు ఏదులాబాద్ నుంచి మొదలై నాలుగో రోజు జవహర్ నగర్‌లో ముగియనుంది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ సెగ్మెంట్ అయిన మల్కాజిగిరిలో డంపింగ్ యార్డు సమస్య వల్ల లక్షలాది మంది ప్రజలు రోడ్డున పడే దుస్థితి వచ్చిందని తెలిపారు.విపరీతమైన చెత్త వల్ల ఆ ఏరియా నుంచి ముప్పై కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు కలుషితం అయ్యాయని ఎంపీ అన్నారు. దీనిపై అనేక సార్లు ముఖ్యమంత్రిని కలిసినా ఫలితం లేదని విమర్శించారు. తన నియోజకవర్గ ప్రజల సమస్యను తానే స్వయంగా ప్రభుత్వం దృష్టికి మరోసారి తీసుకురావాలని ఈ యాత్ర మొదలు పెట్టినట్లు చెప్పారు. ఈరోజు ఏదులాబాద్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాత్ర ప్రారంభమైందన్నారు. నాలుగో రోజు మహాసభ నిర్వహించి పాదయాత్రను ముగిస్తామని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## అర్ణబ్ తుపాను ప్రభావం: పలు రైళ్లు రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే

**అర్ణబ్ తుపాను కారణంగా రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం**

**ప్రయాణికుల భద్రత దృష్ట్యా పలు రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే**

**అక్టోబర్ 27, 28 తేదీల్లో కొన్ని రైళ్లు పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా రద్దు**

**సికింద్రాబాద్, హైదరాబాద్ నుంచి వెళ్లే పలు కీలక సర్వీసులు నిలిపివేత**

**ప్రయాణానికి ముందు రైలు స్టేటస్ చూసుకోవాలని ప్రయాణికులకు సూచన**

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను ప్రభావంతో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. తుపాను కారణంగా ప్రయాణికుల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. నేడు, రేపు (అక్టోబర్ 27, 28) పలు రైలు సర్వీసులను పూర్తిగా రద్దు చేయగా, ఓ రైలును పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు రద్దయిన రైళ్ల జాబితాను కూడా విడుదల చేసింది.తుపాను తీరం వైపు సమీపిస్తున్న కొద్దీ బలమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైల్వే ట్రాక్‌లపై నీరు నిలిచిపోవడం, సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక సమస్యలు తలెత్తడం వంటి ప్రమాదాలను నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు వివరించారు. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్, లింగంపల్లి వంటి ప్రధాన స్టేషన్ల నుంచి కోస్తాంధ్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వైపు వెళ్లే సర్వీసులపై ఈ ప్రభావం పడింది. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు తప్పనిసరిగా రైలు నడిచేది లేనిది నిర్ధారించుకోవాలని, రైల్వే అధికారిక వెబ్‌సైట్ లేదా చీజుూ యాప్ ద్వారా తమ రైలు స్టేటస్‌ను తెలుసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.



## బడులు పెట్టి చేతులు దులుపుకొంటే సరిపోదు..

**రేవంత్ సర్కార్‌పై ఆకునూరి మురళి తీవ్ర విమర్శలు**

**విద్యా వ్యవస్థలో లోపాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ ఐఏఎస్**

**పిల్లల భద్రతపై ప్రభుత్వానికి నిబద్ధత ఉండాలంటూ వ్యాఖ్యలు**

**తెలంగాణ ఫౌండేషన్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్**

**విద్యా బడ్జెట్ పెంచాలని, స్కూల్ బస్సులు ఏర్పాటు చేయాలని సూచన**

**ఐదేళ్ల విద్యా ప్రణాళిక అమలు చేయాలని విజ్ఞప్తి**

ఖమ్మం జిల్లాలో ఐదేళ్ల చిన్నారి ధనశ్రీ మృతి ఘటనపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో పిల్లలకు సరైన వసతులు, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. పిల్లల విద్య, భద్రత విషయంలో ప్రభుత్వానికి అవసరమైన నిబద్ధత కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.ఖమ్మం జిల్లా కేవీపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో విషకీటకం కుట్టడంతో ఐదేళ్ల ధనశ్రీ మృతి చెందిన ఘటనపై మురళి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "సారీ తల్లీ ధనశ్రీ.. నిన్ను ఈ ప్రపంచానికి దూరం చేసుకున్నాం. అన్ని బడుల్లో మంచి వసతులతో కూడిన ప్రీప్రైమరీ తరగతులు, గదులు ఉండి ఉంటే నువ్వు ఈ రోజు బతికి ఉండేదానివి" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లల విద్య, భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్య అంశాలు కావాలని ఆకునూరి మురళి సూచించారు. కనీస సౌకర్యాలు లేని ప్రీప్రైమరీ పాఠశాలలను ప్రారంభించి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలోని 60 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా కమిషన్ సిఫార్సుల ప్రకారం నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులతో తెలంగాణ ఫౌండేషన్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విద్యా బడ్జెట్‌ను పెంచాలని, విద్యార్థుల సౌకర్యార్థం స్కూల్ బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తక్షణమే ఐదేళ్ల ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కోరారు.మరోవైపు, అంగన్‌వాడీ టీచర్ స్థానికంగా ఉండకపోవడం, నిర్లక్ష్యం కారణంగానే చిన్నారి మృతి చెందిందని స్థానికులు ఆరోపించారు. టీచర్‌పై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులతో కలిసి టేకులపల్లి రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ నిరసనకు రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

## తెలంగాణ సీనియర్ ఐఏఎస్ కీలక నిర్ణయం.. వీఆర్ఎస్‌కు దరఖాస్తు

వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న జయేశ్ రంజన్

దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం

ప్రస్తుతం పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు

ఉమ్మడి ఏపీలో పలు జిల్లాలకు కలెక్టర్‌గా సేవలు

తెలంగాణ ఐటీ, పరిశ్రమల రంగాల్లో కీలక పాత్ర

తెలంగాణ సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ దరఖాస్తుపై కేంద్ర సిబ్బంది శిక్షణ వ్యవహారాల శాఖ (డీఓపీటీ), రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ప్రస్తుతం జయేశ్ రంజన్ తెలంగాణ ప్రభుత్వంలో మెట్రోపాలిటన్ ప్రాంత, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. యూత్ అడ్వాన్స్‌మెంట్, పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖలకు సంబంధించిన అదనపు బాధ్యతలు కూడా చూస్తున్నారు.1992 బ్యాచ్‌కు చెందిన జయేశ్ రంజన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక పదవుల్లో పనిచేశారు. వైఎస్సార్ కడప, గుంటూరు, మెదక్ జిల్లాల కలెక్టర్‌గా సేవలందించారు. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్‌గా, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య రంగాల అభివృద్ధిలో కీలక బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాద్‌లో టీ-హబ్ ఏర్పాటు, ఐటీ రంగానికి సంబంధించిన విధానాల రూపకల్పనలో ముఖ్య పాత్ర పోషించారు. పరిశ్రమలకు పెట్టుబడులను ఆకర్షించే కార్యక్రమాల్లోనూ పనిచేశారు.ఈ ఏడాది ప్రభుత్వంలోని కీలక బాధ్యతలు చేపట్టిన ఆయన.. పదవీకాలం ముగియడానికి ముందే వీఆర్ఎస్ కోరడం ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా 2027 సెప్టెంబర్ 30న పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఏడాది ముందుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# రాజకీయాలలో 'భారతీయ ఆత్మ' ఎక్కడ?



భారత రాజకీయ యవనికపై ప్రస్తుతం నడుస్తున్న పరిణామాలు కేవలం సాధారణ ప్రభుత్వ మార్పిడి లేదా ప్రతిపక్షాల విమర్శల చుట్టూ మాత్రమే తిరగడం లేదు. అది అంతకంటే లోతైన, తీవ్రమైన ప్రజాస్వామ్య సంక్షోభాన్ని సూచిస్తోంది. సృష్టి, వినాశనాల మధ్య సాగే మహా తాండవ నృత్యానికి నిర్దిష్టమైన ప్రణాళిక అవసరం లేదని, విశ్వానికి ఆ అడుగులు ముందే తెలుసని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్న మాటలు ప్రస్తుత రాజకీయ వాతావరణానికి సరిగ్గా సరిపోతాయి. అధికార పీఠంపై ఉన్న ప్రభుత్వ అణచివేత చర్యలు ఎంతటి తీవ్రమైన స్థాయికి చేరుతున్నాయో, దానికి అంతే స్థాయిలో వీధుల్లో యువత నుంచి తీవ్రమైన తిరుగుబాటు ఎదురవుతోంది. ఈ పరిస్థితులు దేశ రాజకీయ భవిష్యత్తును ఒక సరికొత్త మలుపు తిప్పే సూచనలను స్పష్టంగా కనిపింపజేస్తున్నాయి. నేడు మన కళ్లముందు కనిపిస్తున్న అత్యంత విచారకరమైన నిజమేమిటంటే, వలసపాలన ముగిసి దశాబ్దాలు గడిచినా, భారత పాలనా యంత్రాంగం, రక్షక భట వ్యవస్థలు ఇంకా నాటి ముద్రల నుంచి బయటపడలేకపోవడమే. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుడు చెప్పేదే నిజమని నమ్మి, అతడు తప్పు చేశాడని నిరూపించే బాధ్యత ప్రభుత్వంపై ఉండాలి. కానీ మన దేశంలో ప్రతి పౌరుడినీ అనుమానాస్పదంగా చూడటం, అతడు తన నిర్దోషిత్వాన్ని తాను నిరూపించుకోవాల్సిన పరిస్థితికి నెట్టడం పరిపాటిగా మారింది. పోలీసు బలగాలు సైతం తమ రాజకీయ యజమానుల ప్రయోజనకరం, వారి ఆదేశాలతో శాంతియుత నిరసనకారులు, మహిళలు, విద్యార్థులపై నిర్దాక్షిణ్యంగా దాడులు చేస్తుండటం అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను దిగజార్చుతోంది. 1977 అత్యవసర పరిస్థితి కాలంలో నటి స్నేహలతా రెడ్డి, సాంకేతిక విద్యార్థి పి. రాజన్ వంటి వారి ప్రాణాలు బలితీసుకున్న నాటి పోలీసు క్రూరత్వం నేటికీ మారలేదనడానికి ప్రస్తుత సంఘటనలే ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. 1977లో జాతీయ రక్షక భట సంఘం ఏర్పాటైనా, అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినా రక్షక భట సంస్కరణలు నెరవేరకుండా కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. రాజకీయాలుచూడండి మరిన్ని కనుగొనండి రాజకీయాలు చూడండి మ్యాప్‌లు చూడండి ఆసియా సంస్కృతి౼ాశ్రీంశీ =ఝుస – స్టార్‌లింక్ మనకు అవసరమా! ప్రస్తుత మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను, సామాజిక కార్యకర్తలను, విద్యార్థులను ఏళ్ల తరబడి విచారణ లేకుండా జైళ్లలోనే ఉంచడానికి ఉపయోగిస్తున్న నిరంకుశ చట్టాల మూలాలు గత పాలనలోనే ఉన్నాయి. భీమా కోరేగావ్ నిందితులు, శార్జీల్ ఇమామ్, ఉమర్ ఖలీద్ వంటి వారిపై ఉపయోగిస్తున్న చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, జాతీయ భద్రతా చట్టం, సమాచార సాంకేతిక చట్టంలోని వివాదాస్పద విభాగాలు, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం వంటి వాటిని గతంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం తెచ్చినవేనన్నది చేదు నిజం. నేడు పాలక ప్రభుత్వం ఆ చట్టాల పదును పెంచి పౌర హక్కులను, విమర్శకుల గొంతులను మరింతగా కాలరాస్తోంది. ప్రజాస్వామ్యాన్ని మరియు దేశ భద్రతను రక్షించడానికని తెచ్చిన చట్టాలే నేడు పౌరుల ప్రాథమిక హక్కులను తొక్కిపెట్టే ఆయుధాలుగా మారడం ఒక చారిత్రక నిర్ణయం. గతాన్ని సరిదిద్దుకుని, తమ హయాంలో చేసిన పొరపాట్లను అంగీకరించి ప్రాయశ్చిత్తం చేసుకున్నప్పుడే విపక్షాలకు ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించే నైతిక హక్కు దక్కుతుంది. అదే సమయంలో, దేశ రాజధాని ఢిల్లీ వీధుల్లో జరుగుతున్న నిరసనలు, తిరుగుబాట్లు నూతన రాజకీయ చైతన్యానికి సంకేతంగా నిలుస్తున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల ఆక్రోశం, అంతర్జాల మాధ్యమాల్లో పొంగిపొర్లుతున్న యువత ఆగ్రహం వ్యవస్థాగత మార్పును గట్టిగా కోరుకుంటున్నాయి. దేశంలో ప్రధానమైన ప్రదేశంలో 'త్రివర్ణ పతాక ప్రదర్శన'కు అనుమతి నిరాకరించడం, చేతిలో జాతీయ జెండాను చేతబూనిన వారిని కూడా అనుమానించడం చూస్తుంటే, అసలు పౌరుడు దేశభక్తుడో కాదో నిర్ణయించే హక్కు ఎవరికి ఉందనే ప్రశ్న ప్రతి ఒక్కరిలో తలెత్తుతోంది. ప్రభుత్వం ప్రజల దృష్టిని ఈ ఆందోళనల నుంచి మళ్లించడానికి ఎంత ప్రయత్నించినా, వీధుల్లో వ్యక్తమవుతున్న నిరసన జ్వాలల కాకను కప్పిపుచ్చడం ఏమాత్రం సాధ్యం కావడం లేదు. విదేశాంగ దౌత్యం, అంతర్జాతీయ చమురు ఒప్పందాల మెరుపుల వెనుక దేశీయంగా చెలరేగుతున్న తీవ్ర అసంతృప్తిని కప్పిపుచ్చడం సులభం కాదు. కళాకారులకు సమాదరణే 'పికాసో'కు నివాళి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పర్యటనలు, పారిశ్రామిక దిగ్గజాల వ్యాపార వ్యూహాలు ప్రభుత్వానికి కొంత ఊరటనిచ్చినప్పటికీ, స్వదేశంలో మండుతున్న నిరుద్యోగం, అణచివేత సమస్యలకు అవి ఏమాత్రం పరిష్కారం చూపలేవు. విదేశాల్లో భారత్ తన బలాన్ని, ప్రభావాన్ని చాటుకోవాలంటే ముందుగా స్వదేశంలో ఉత్పన్నమవుతున్న రాజకీయ అలజడులను కారుణ్యంతో, రాజ్యాంగబద్ధంగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికార బలగాలతో, అణచివేత చర్యలతో నిరసనలను తాత్కాలికంగా ఆపవచ్చేమో కానీ, పౌరుల మనస్సులో రగులుతున్న అసంతృప్తిని చల్లార్చలేరు. రాబోయే రోజుల్లో జరిగే వివిధ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు కేవలం సాధారణ అధికార మార్పిడికి మాత్రమే కాకుండా, ఈ నిరంకుశ రాజకీయ సంస్కృతికి ఒక ప్రజా తీర్పుగా మారబోతున్నాయి. ఒకపక్క ప్రతిపక్షాలను ఏకం చేస్తూ రాహుల్ గాంధీ వేస్తున్న వ్యూహాత్మక అడుగులు, మరొకపక్క తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వం ప్రయోగిస్తున్న అధికార బలగాలు పౌరుడేనని స్పష్టమవుతోంది

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

## రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝుస% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## రూపాయి చారిత్రాత్మక పతనం

### డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# హనుమకొండ, వరంగల్ జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి: తెలంగాణ రైతు రక్షణ సమితి





?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

?వర్షాభావ పరిస్థితులతో తీవ్రంగా నష్టపోయిన హనుమకొండ, వరంగల్ జిల్లాలను వెంటనే కరువు ప్రభావిత జిల్లాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవక భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులకు దిగుబడులు రాక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నష్టపరిహారంతో పాటు పంటల బీమా పరిహారాన్ని చెల్లించాలని కోరారు. సాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి నాయకులు సుకినే సుధాకర్, చౌల రామారావు, అంబిరి శ్రీనివాస్, భిక్షపతి, పాల్గొన్నారు.

# టిప్పర్ బ్యాటరీల దొంగ అరెస్ట్: ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్




(ఆత్మకూర్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

ఆత్మకూర్ మండలం గూడేప్పాడ్ పరిధిలో టిప్పర్ వాహనం బ్యాటరీలను దొంగిలించిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఆత్మకూర్ పోలీసు ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపారు. మంగళవారం వివరాలను వెల్లడిస్తూ.. వరంగల్‌లోని కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన పస్తం ఐలుకుమార్ (35) గత జూలై నెలలో గూడేప్పాడ్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద నిలిపి ఉంచిన, రెగొండ మండలానికి చెందిన మేకల భాస్కర్ రెడ్డికి చెందిన టిప్పర్ వాహనం నుంచి రెండు బ్యాటరీలను దొంగిలించాడు. సోమవారం గూడేప్పాడ్ జంక్షన్‌లోని రాజరాజేశ్వరి పంక్చర్ షాప్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఐలుకుమార్‌ను ఇన్‌స్పెక్టర్ బాబులాల్ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి సుమారు రూ.20 వేల విలువైన రెండు బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పరకాల న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ కరణ్, మహిళా కానిస్టేబుల్ ప్రవళిక, హోంగార్డు రామన్న పాల్గొన్నారు.

# గోవిందు శ్రీధర్ తల్లి పార్థివదేహానికి నివాళులర్పించిన బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ విజయచందర్ రెడ్డి

(దామెర - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

దామెర మండలం పులుకుర్తి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గోవిందు శ్రీధర్ తల్లి గోవింద వసంత ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మంగళవారం వారి నివాసానికి చేరుకుని, వసంత పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టసమయంలో కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా నాయకుడు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్, మండల నాయకుడు గన్ను సతీష్, మండల ఉపాధ్యక్షుడు పెంచాల జగన్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి పెరుక శ్రీనివాస్, ఈదునూరి రాకేష్, బూత్ అధ్యక్షుడు భూతం రాజు, బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం ములుగులో ఘనంగా సైకిల్ ర్యాలీ: ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్



(ములుగు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 26, 2026)

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) సుధీర్ రామ్‌నాథ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అమరులకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణరక్షణ కోసం విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసుల త్యాగాలు, ధైర్యసాహసాలు చిరస్మరణీయమని స్మరించుకున్నారు. అమరవీరుల త్యాగఫలం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసుల పాత్ర వెలకట్టలేనిదని, ఎల్లప్పుడూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలి: బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి



?(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

?వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి పాల్గొని గ్రామాల వారీగా నియమితులైన ఇంచార్జీలకు దిశానిర్దేశం చేస్తూ, నూతన ఓటర్ల నమోదు ప్రక్రియను సమీక్షించారు.

?అర్హత కలిగిన ప్రతీ పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు సావురే రాజేశ్వరరావు, మండల మాజీ యూత్ నాయకులు బత్తిని వంశీ గౌడ్, మందపెల్లి మధుకర్, టౌన్ మాజీ అధ్యక్షుడు పాపని రవీందర్, మాజీ సర్పంచ్ వంగాల భగవాన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంకూస్, మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు బాషనోయిన సాగర్, కొమ్ము కుమారస్వామిలతో పాటు గ్రామ ఇంచార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిగడ్డను పక్కనబెట్టి తెలంగాణను ఎండబెడుతున్నారు: బీఆర్ఎస్ దామెర మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ

(దామెర - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)



కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మడిహెట్టి వద్ద కాళేశ్వరం రీ-డిజైన్ పేరుతో కాలయాపన చేస్తూ తెలంగాణ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని దామెర మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గండు రామకృష్ణ (రాము) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తుమ్మడిహెట్టి వద్ద కేవలం 100 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందని, డైవర్షన్లు పోగా వినియోగించుకునేది 60 నుంచి 70 టీఎంసీలు మాత్రమేనని పేర్కొన్నారు. అక్కడి నుంచి నీటిని మళ్లించాలన్నా మళ్లీ ఎత్తిపోతల (లిఫ్టులు) ఏర్పాటు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహారాష్ట్ర ప్రభుత్వ అపాయింట్‌మెంట్ దొరకడానికే మూడేళ్లు పట్టిందని, ఇక ప్రాజెక్టు అనుమతులు ఎప్పుడు తెచ్చి, ఎప్పుడు నిర్మించి, నీళ్లు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. అంతవరకు రాష్ట్రం ఎండిపోవాల్సిందేనా అని ప్రశ్నించారు. 284 టీఎంసీల నీటి లభ్యత ఉన్న మేడిగడ్డ ప్రాజెక్టును పడావు పెట్టి, కేవలం రెండు పిల్లర్లను బాగు చేయలేక పక్కనబెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. తుమ్మడిహెట్టి పూర్తయ్యే వరకు మేడిగడ్డ నుంచైనా నీటిని వాడుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. మేడిగడ్డను పక్కనబెట్టిన సాకుతో ఈ సీజన్‌లో 750 టీఎంసీల నీటిని ఆంధ్రాకు పంపి తెలంగాణను ఎండబెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన సమైక్య పాలకుల కంటే అధ్వాన్నంగా తయారైందని, రేవంత్ రెడ్డి పాలన వల్ల తెలంగాణకు నయాపైసా ఉపయోగం లేదని గండు రామకృష్ణ మండిపడ్డారు.



ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు జలగం సోమన్న గారి తండ్రిగారైన జలగం రామచంద్రు గారు పరమపదించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట జంజిరాల మనోహర్ గారు, రావుల రాములు గారు, స్వామి గారు, రవి గారు మరియు సతీష్ తదితరులు నివాళులర్పించడం జరిగింది

# నకిరేకల్ పారిశుద్ధ్య కార్మికులతో ఆత్మీయంగా మమేకమై దళిత కాలనిలో పుట్టిన మీ ఇంటి బిడ్డగా మీకు అండగా ఉంటా దైద రవీందర







రహదారి బంగ్లాలో కార్మికులతో కలిసి టీ తాగుతూ.. వారి సాధకబాధలు వింటూ.. ఆత్మీయంగా మాట్లాడిన దైద రవీందర్.

ఈ రోజు నకిరేకల్ రహదారి బంగ్లాలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి టీ తాగుతూ, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, వారి సమస్యలను ఆత్మీయంగా విన్నారు దైద రవీందర్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమీ వాడలో పుట్టిన మీ బిడ్డగా, మీ ఆశీర్వాదాలతో, మీ అండదండలతో ఈ స్థాయికి వచ్చాను. దేవుడి దయతో నాకు ఉన్నదాంట్లో పేదలకు సహాయం చేస్తూ, దైద సుందరయ్య ఫౌండేషన్ ద్వారా మీకు ఎల్లప్పుడూ అండగా ఉండేందుకు కృషి చేస్తానుమీ కష్టాల్లో మీతో ఉంటాను మీ కన్నీళ్లలో తోడుగా నిలుస్తాను మీ సంతోషాల్లో భాగస్వామిని అవుతాను. మీకు అవసరమైన సమయంలో నాకు చేతనైన సహాయం చేస్తూ, మీ కుటుంబ సభ్యుడిలా మీ వెంటే ఉంటాను అని భరోసా ఇచ్చారు

పారిశుద్ధ్య కార్మికుల సేవలకు శిరస్సు వంచి వందనం

ఒక నగరం, ఒక పట్టణం ఒక గ్రామం ఆరోగ్యంగా పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వారు పడే శ్రమ వెలకట్టలేనిదివారు చేసే సేవల వల్లే మన వీధులు శుభ్రంగా ఉంటాయి మన పరిసరాలు ఆరోగ్యకరంగా మారుతాయి.. మన సమాజం సురక్షితంగా ఉంటుందిప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి.. వారి కష్టాన్ని గుర్తించడం మన బాధ్యత వారికి అండగా నిలవడం మన కర్తవ్యం

దైద రవీందర్ ఆత్మీయ సందేశం

మీరు నాకు అందించే ఆశీర్వాదాలే నా బలం మీ అభిమానం నాకు స్ఫూర్తి మీ కష్టాల్లో మీకు అండగా నిలవడమే నా బాధ్యత పేదల పక్షాన కార్మికుల సంక్షేమం కోసం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు తోడుగా నిలుస్తూ ముందుకు సాగుతాను.ఆప్యాయతతో పలకరించే మనసు కష్టాన్ని గుర్తించే హృదయం.. ఆపదలో అండగా నిలిచే నిబద్ధతే నిజమైన నాయకత్వానికి నిదర్శనం దైద రవీందర్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# మన ఓట్లు దొంగిలించబడుతున్నాయి.

ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగించారు
నిబంధనలను, చట్టాలను ఉల్లంఘించారు
ప్రశ్నలు అడిగిన వారిపై లాఠీలు ఝుళిపించారు
ఇక ఉపేక్షించేది లేదు
అందరం ఒక్కటిగా పోరాడుదాం మన గళాన్ని బలంగా వినిపిద్దాం

నవంబర్ 1 ఛలో ఢిల్లీ
ప్రజా పాదయాత్ర మహా ర్యాలీ
ఓటును రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం
విద్యార్థులు రైతులు, కార్మికులు మహిళలు యువకులు మరియు వ్యాపారులు ప్రజాస్వామ్యం పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ ప్రజా పాదయాత్ర మరియు ర్యాలీకి తరలిరండి
ఓటు మనది పోరాటం కూడా మనదే
రామ్‌లీలా మైదానం న్యూఢిల్లీ

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



అన్వేషనేత్రం

# రక్తదాన శిబిరంలో స్వయంగా రక్తదానం చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

?రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో 101 యూనిట్ల రక్తం సేకరణ






?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

?పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో, రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో భీమారం శుభం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని 101 యూనిట్ల రక్తాన్ని విరాళంగా ఇచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత స్వయంగా రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.

?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితుల విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానంలో భాగస్వాములు కావాలని, సామాజిక బాధ్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అదనపు డీసీపీలు సురేష్, వి. శ్రీనివాస్, ఏసీపీలు మధుసూదన్, నరసింహారావు, సత్యనారాయణ, ఏఆర్ ఏసీపీలు నాగయ్య, అనంతయ్య, సురేంద్ర, పలువురు సీఐలు, ఎస్ఐలు, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి.శ్రీనివాస్ రావు, జిల్లా పాలక మండలి సభ్యుడు కె.రాకేష్ రావు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి: తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ



?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

?మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని బేగంపేట ప్రజాభవన్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

?గత మూడేళ్లుగా మాజీ సర్పంచులకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోందని నాయకులు ఆరోపించారు. గ్రామాల అభివృద్ధికి అప్పులు చేసి పనులు పూర్తి చేసిన మాజీ సర్పంచులు బిల్లులు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజాభవన్‌లో 13 సార్లు వినతిపత్రాలు సమర్పించినా స్పందన లేకపోవడం విచారకరమన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపే సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నూతన ఉపాధ్యక్షుడు కుర్ర వెంకటేష్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి కేశపోయిన మల్లయ్య, మెడబోయిన గణేష్, ఎల్లారెడ్డి గారి అరవింద్ రెడ్డి, జనగామ జిల్లా నాయకురాలు శారద, బోట్లుల రవి, మంగ నరసింహులు, సానబోయిన సుధాకర్ గౌడ్, గంధం మల్లారెడ్డి, శంకర్ నాయక్, పూర్ణచందర్ గౌడ్ పాల్గొన్నారు.

# బుర్ర సురేందర్ గౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

?నడికూడ మండలం నర్సాక్కపల్లి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్ సోదరుడు దివంగత బుర్ర సురేందర్ గౌడ్ పెద్దకర్మ కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సురేందర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

?ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



వారికి ఆర్థిక సాయం అందజేసి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పర్నెం మల్లారెడ్డి, పరకాల మాజీ మండల అధ్యక్షుడు కటుకూరి దేవేందర్ రెడ్డి, పరకాల మండల అధ్యక్షుడు చందు, నడికూడ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నార్లపూర్ సర్పంచ్ రవీందర్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క ఓటరును రాజకీయ ప్రతినిధులు గుర్తించాలి

## సర్ ప్రక్రియలో ఈఆర్వో, ఏ ఈ ఆర్ ఓ లా కృషి ప్రశంసనీయం

## సర్ ప్రక్రియలో పారదర్శకంగా పని చెయ్యాలి- కలెక్టర్ బి.చంద్రశేఖర్

అన్వేషనేత్రం నల్గొండ జిల్లా అక్టోబర్ 27:-

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర చాలా ముఖ్యమని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్ శ్రీ దేవసేన అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, చండూరు ఆర్డీవో మరియు మునుగోడు ఈ ఆర్ ఓ కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ ప్రక్రియ పై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సర్ ప్రక్రియ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడంలో అధికారులతో పాటు, రాజకీయ పార్టీల పాత్ర ముఖ్యమని అన్నారు. సర్ ప్రక్రియలో అధికారులతో కలిసి పని చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ఇందులో భాగంగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం సర్ ఫారాలపై వచ్చిన అభ్యంతరాలను నవంబర్ 5 వరకు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, ఇంకా ఎక్కడైనా అర్హులైన వారు ఓటరుగా నమోదు కు అవకాశం ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు అలాంటి వారందరిని గుర్తించి ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని చెప్పారు. అర్హులు ఏ ఒక్కరు ఓటరు జాబితా నుండి తప్పిపోకూడదన్నారు.రాజకీయ పార్టీలు ఇంకా ఎక్కడైనా బిఎల్ఏ లను నియమించకుంటే వెంటనే నియమించాలని కోరారు. రాబోయే వారం రోజులు సర్ ప్రక్రియలో అర్హులైన వారందరూ ఓటరుగా నమోదయ్యేలా పక్కాగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రతివారం నిర్వహించే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశానికి హాజరవుతున్నారా? ఓటరు జాబితాలో చనిపోయిన, తొలగించిన వారి పేర్లను చూసుకున్నారా? లేదా అని అడిగి రాజకీయ పార్టీల ప్రతినిధులను తెలుసుకున్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో సర్ ప్రక్రియ పకడ్బందీగా జరిగిందని, ప్రతివారం క్రమం తప్పకుండా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించారని ,సర్ పై తమకు వచ్చిన సందేహాలన్నింటిని ఈ ఆర్ ఓ,ఆర్డిఓ ఎప్పటికప్పుడు తీర్చారని, సర్ ప్రక్రియలో ఈఆర్వో,ఏ ఈ ఆర్ ఓ లందరు బాగా కృషి చేశారని అభినందించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా మునుగోడు నియోజకవర్గానికి సంబంధించి అన్ని హియరింగ్స్ ను పూర్తి చేయడం జరిగిందని, వచ్చిన ఫారం 6 ,7, 7 ఏ పరిశీలించామని,అన్ కలెక్టెడ్ ఫారాలన్నింటిని బిఎల్ఏ ల సమక్షంలో పరిశీలించడం జరిగిందని, ఫారం 6,7,8 లపై వచ్చిన అభ్యంతరాలను నవంబర్ 5 న పరిష్కరించేందుకు చివరి తేదీగా ఈసీ నిర్ణయించడం జరిగిందని, నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు . మిగిలిపోయిన అభ్యంతరాలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఓటరు జాబితా పరిశీలకురాలికి వివరించారు. అనంతరం ఓటరు జాబితా పరిశీలకురాలు జిల్లాలోని ఈఆర్వోలు, ఏఈఆర్ఓ లతో సర్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఫారం 6,7,7ఏ,8 లను వివిధ స్థాయిలలో చేసిన తనిఖీ , ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్ల అవసరం ,ఆన్లైన్లో ఎప్పటికప్పుడు ఓటరు జాబితా సవరణ, తదితర అంశాలపై సమీక్షించారు. అలాగే వివిధ పారాలపై వచ్చిన అభ్యంతరాలపై ఏర్పాటు చేసిన హియరింగ్స్ కు ఓటర్లకు సరైన సమయం ఇచ్చింది లేనిది అడిగి తెలుసుకున్నారు. సర్ ప్రక్రియకు సంబంధించి రికార్డులన్నింటినీ జాగ్రత్తగా నిర్వహించాలని ,బిఎల్ఓ యాప్ లో అన్ని వివరాలు నమోదు అయ్యేలా చూడాలని , రెండు చోట్ల నమోదైన ఓటర్ల వివరాలను మరోసారి తనిఖీ చేయాలని, ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక





సర్ ప్రక్రియ మొత్తం పూర్తి జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడ తప్పులు జరగకుండా చూసుకోవాలని, పూర్తి పారదర్శకంగా చేయాలని, సర్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలన్నదే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఈ ఆర్ ఓ దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, నల్గొండ ఈఆర్వో ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మిర్యాలగూడ ఈఆర్ఓ ,ఆర్డిఓ రమణారెడ్డి, చండూర్ ఆర్డిఓ మరియు మునుగోడు ఈఆర్వో శ్రీదేవి, ఆయా నియోజకవర్గాలఏ ఈ ఆర్ ఓ లు, తహసిల్దార్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర చాలా ముఖ్యమని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్ శ్రీ దేవసేన అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, చండూరు ఆర్డీవో మరియు మునుగోడు ఈ ఆర్ ఓ కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ ప్రక్రియ పై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సర్ ప్రక్రియ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడంలో అధికారులతో పాటు, రాజకీయ పార్టీల పాత్ర ముఖ్యమని అన్నారు. సర్ ప్రక్రియలో అధికారులతో కలిసి పని చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ఇందులో భాగంగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం సర్ ఫారాలపై వచ్చిన అభ్యంతరాలను నవంబర్ 5 వరకు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, ఇంకా ఎక్కడైనా అర్హులైన వారు ఓటరుగా నమోదు కు అవకాశం ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు అలాంటి వారందరిని గుర్తించి ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని చెప్పారు. అర్హులు ఏ ఒక్కరు ఓటరు జాబితా నుండి తప్పిపోకూడదన్నారు.రాజకీయ పార్టీలు ఇంకా ఎక్కడైనా బిఎల్ఏ లను నియమించకుంటే వెంటనే నియమించాలని కోరారు. రాబోయే వారం రోజులు సర్ ప్రక్రియలో అర్హులైన వారందరూ ఓటరుగా నమోదయ్యేలా పక్కాగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రతివారం నిర్వహించే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశానికి హాజరవుతున్నారా? ఓటరు జాబితాలో చనిపోయిన, తొలగించిన వారి పేర్లను చూసుకున్నారా? లేదా అని అడిగి రాజకీయ పార్టీల ప్రతినిధులను తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో సర్ ప్రక్రియ పకడ్బందీగా జరిగిందని, ప్రతివారం క్రమం తప్పకుండా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించారని ,సర్ పై తమకు వచ్చిన సందేహాలన్నింటిని ఈ ఆర్ ఓ,ఆర్డిఓ ఎప్పటికప్పుడు తీర్చారని, సర్ ప్రక్రియలో ఈఆర్వో, ఏ ఈ ఆర్ ఓ లందరు బాగా కృషి చేశారని అభినందించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా మునుగోడు నియోజకవర్గానికి సంబంధించి అన్ని హియరింగ్స్ ను పూర్తి చేయడం జరిగిందని, వచ్చిన ఫారం 6 ,7, 7 ఏ పరిశీలించామని,అన్ కలెక్టెడ్ ఫారాలన్నింటిని బిఎల్ఏ ల సమక్షంలో పరిశీలించడం జరిగిందని, ఫారం 6,7,8 లపై వచ్చిన అభ్యంతరాలను నవంబర్ 5 న పరిష్కరించేందుకు చివరి తేదీగా ఈసీ నిర్ణయించడం జరిగిందని, నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు . మిగిలిపోయిన అభ్యంతరాలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఓటరు జాబితా పరిశీలకురాలికి వివరించారు. అనంతరం ఓటరు జాబితా పరిశీలకురాలు జిల్లాలోని ఈఆర్వోలు, ఏఈఆర్ఓ లతో సర్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఫారం 6,7,7ఏ,8 లను వివిధ స్థాయిలలో చేసిన తనిఖీ , ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్ల అవసరం ,ఆన్లైన్లో ఎప్పటికప్పుడు ఓటరు జాబితా సవరణ, తదితర అంశాలపై సమీక్షించారు. అలాగే వివిధ పారాలపై వచ్చిన అభ్యంతరాలపై ఏర్పాటు చేసిన హియరింగ్స్ కు ఓటర్లకు సరైన సమయం ఇచ్చింది లేనిది అడిగి తెలుసుకున్నారు. సర్ ప్రక్రియకు సంబంధించి రికార్డులన్నింటినీ జాగ్రత్తగా నిర్వహించాలని ,బిఎల్ఓ యాప్ లో అన్ని వివరాలు నమోదు అయ్యేలా చూడాలని , రెండు చోట్ల నమోదైన ఓటర్ల వివరాలను మరోసారి తనిఖీ చేయాలని, ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక సర్ ప్రక్రియ మొత్తం పూర్తి జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడ తప్పులు జరగకుండా చూసుకోవాలని, పూర్తి పారదర్శకంగా చేయాలని, సర్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలన్నదే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఈ ఆర్ ఓ దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, నల్గొండ ఈఆర్వో ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మిర్యాలగూడ ఈఆర్ఓ ,ఆర్డిఓ రమణారెడ్డి, చండూర్ ఆర్డిఓ మరియు మునుగోడు ఈఆర్వో శ్రీదేవి, ఆయా నియోజకవర్గాలఏ ఈ ఆర్ ఓ లు, తహసిల్దార్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తూ ధనార్జనే ధ్యేయంగా రిషి ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి..బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్

కూకట్‌పల్లి లోని రిషి ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలలో నిబంధనలు ఉల్లంఘిస్తూ అనగా కామన్ క్యాంపస్ యాక్సెస్, లాబొరేటరీ సౌకర్యాలు, విద్యా మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థుల భద్రత సౌకర్యాలు లేకుండా నడుపుతున్న రిషి కాలేజీని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆడిట్ సెల్ మరియు జీచీఖ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బోరెల్లి సురేష్ మాట్లాడుతూ కూకట్‌పల్లి, హైదరాబాద్‌లోని రిషి ఇంజనీరింగ్ కాలేజ్ మరియు రిషి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ యొక్క మౌలిక సదుపాయాలు, విద్యా సౌకర్యాలు మరియు క్యాంపస్ ఏర్పాట్లకు సంబంధించిన అనేక సమస్యలు ఉంటున్నాయని ఖ+జ, ూా×జుజు నిబంధనలను పాటించకుండా ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న కాలేజీ యజమాన్యం విద్యార్థుల భద్రతను గాలికి వదిలేసిందని అన్నారు.




అదేవిధంగా ఇంజనీరింగ్ కాలేజ్ మరియు డిగ్రీ కాలేజ్ ఒకే ప్రాంగణంలో, ఒకే కామన్ ఎంట్రన్స్ గేట్‌తో నడుస్తున్నాయని మా దృష్టికి వచ్చింది. లాబొరేటరీలు మరియు ఇతర అవసరమైన విద్యా సౌకర్యాలు సరిపడా ఉన్నాయా అనే దానిపై కూడా అనుమానాలు ఉన్నాయి. యూనివర్సిటీ అఫిలియేషన్ నిబంధనలు, టెక్నికల్ విద్యా ప్రమాణాలు మరియు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ నేపథ్యంలో, క్షుణ్ణంగా మరియు నిష్పాక్షికంగా ఈ క్రింది అంశాలను తనికి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు

కామన్ ఎంట్రన్స్ మరియు షేర్డ్ క్యాంపస్,లాబొరేటరీ సౌకర్యాలు,విద్యా మౌలిక సదుపాయాలు అఫిలియేషన్ మరియు నియంత్రణ అనుగుణ్యతఅర్హత కలిగిన అధ్యాపకులు మరియు సిబ్బంది,విద్యార్థుల భద్రత తదితర అంశాలపై వెంటనే ఉస్మానియా యూనివర్సిటీ జీచీఖ అధికారులు స్పందించి ఆ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలి: కుల, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

?వైద్య, సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలందిస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం 60కి పైగా కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

?ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి గౌడ్, ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్ రజక, బీసీ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్, న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ పటేల్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ మాదిగ, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ అధ్యక్షుడు కొమ్ముల బాబు తదితరులు మాట్లాడారు. డాక్టర్ రామకృష్ణ విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించే అంశాన్ని ముఖ్యమంత్రి సానుకూలంగా పరిశీలించాలని కోరారు. సమావేశం అనంతరం వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలను కలసి వినతిపత్రాలు అందజేశారు.

?ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా క్రైస్తవ సంఘం ప్రతినిధులు పాస్టర్ ఐసాక్, పాస్టర్ జోసెఫ్, కేయూ ప్రొఫెసర్ దాస్, టీడీపీ నాయకుడు నరేష్, ఆర్ఎస్పీ నాయకులు శివాజీ, సంధ్య రెడ్డి, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకుడు భిక్షపతి, మాస్టిన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగ నర్సయ్య, బావని రెడ్డి, ఎండి అలీ, ఎం.ఆర్.ఓ. సమ్మయ్య, డాక్టర్ రాము, ప్రేమ్, శ్రవణ్, రవీందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## నల్లగొండలో పోలీసుల బైక్ ర్యాలీ.. జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ జిల్లా, అక్టోబరు 27 ( అన్వేషనేత్రం): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నల్లగొండ పట్టణంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీని ఎస్పీ శరత్ చంద్ర పవార్ జెండా ఊపి ప్రారంభించారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 154 మంది పోలీసులు, తెలంగాణలో నలుగురు విధి నిర్వహణలో అమరులయ్యారని తెలిపారు. వారి త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు, ప్రమాదాలను ఎదుర్కొంటూ ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీసుల సేవలు అభినందనీయమన్నారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.





పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం వారి త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతోపాటు పోలీసుల సేవలు, విధి నిర్వహణలో వారు ఎదుర్కొనే సవాళ్లపై అవగాహన కల్పించడమేనని ఎస్పీ వివరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, చట్టాలను గౌరవించాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

జిల్లా పోలీసు కార్యాలయం నుంచి బయలుదేరిన బైక్ ర్యాలీ ఎన్జీ కళాశాల, రామగిరి, క్లాక్‌టవర్ మీదుగా కొనసాగింది. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, పోలీసు సేవలను ప్రజలకు తెలియజేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా శాంతిభద్రతలు, ప్రజల భద్రతపై అవగాహన కల్పించారు. సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసు శాఖ పేర్కొంది.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, 12వ బెటాలియన్ అదనపు కమాండెంట్ నాగేశ్వరరావు, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సాయుధ రిజర్వు డీఎస్పీ శ్రీనివాసులు, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కందికట్ల దాసుతో క్రీడా సంబంధాలు తక్షణమే రద్దు చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్

**అక్టోబర్ 27, 2026**

నిజామాబాద్ జిల్లాలో సెప్టెంబర్ 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల ఫుట్‌బాల్ పోటీల సందర్భంగా మహిళా రిఫరీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో, మాజీ జిల్లా ఫుట్‌బాల్ కోచ్ కందికట్ల దాసుపై ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ క్రమశిక్షణా చర్యలు చేపట్టింది.

ఈ విషయమై తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ సూచనల మేరకు కందికట్ల దాసుకు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. అయితే, ఆయనకు వ్యక్తిగతంగా అందజేయడానికి ప్రయత్నించిన నోటీసును స్వీకరించకపోవడంతో పాటు, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపిన నోటీసును కూడా తిరస్కరించారు. వివరణ సమర్పించేందుకు కేటాయించిన ఏడు(7) రోజుల గడువు ముగిసినా, ఆయన నుంచి ఎలాంటి వివరణ అందలేదు.

ఈ పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, కందికట్ల దాసుతో అన్ని అధికారిక, సంస్థాగత మరియు క్రీడా సంబంధాలను తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు 21-10-2026 తేదీన అధికారిక ఉత్తర్వు జారీ చేసింది.

క్రీడా సంస్థల పట్ల గౌరవం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తన ప్రతి క్రీడా నిర్వాహకుడు, కోచ్‌కు అవసరమని అసోసియేషన్ స్పష్టం చేసింది.

క్రీడా పరిపాలనలో జవాబుదారితనం, పారదర్శకత, క్రమశిక్షణను కాపాడటానికి అసోసియేషన్ కట్టుబడి ఉంటుందని తెలిపింది.

బండారు ప్రసాద్ అధ్యక్షులు బొమ్మపాల గిరిబాబు
ప్రధాన కార్యదర్శి
ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్

## 15వ రోజుకు చేరిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మె.. ముఖ్యమంత్రికి లేఖల ద్వారా ఆవేదన





**నల్లగొండ,అక్టోబరు 27 ( అన్వేషనేత్రం ):**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరింది. నల్గొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖలు రాసి తమ సమస్యలను, ఆవేదనను తెలియజేశారు.

ఏళ్ల తరబడి ఒప్పంద, పొరుగు సేవల పద్ధతుల్లో పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం, వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుండటంపై ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు ఇవీ.. అన్ని విభాగాల ఉద్యోగులకు హోదాల వారీగా ఉద్యోగ కేటాయింపులు చేపట్టి, ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కోరారు. క్రమబద్ధీకరణ జరిగే వరకు పూర్తి స్థూల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు, ఆరోగ్య బీమాతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాదికి 35 సాధారణ సెలవులు మంజూరు చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ఐదు శాతం వేతన పెంపును అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో సూక్ష్మజీవ శాస్త్ర నిపుణుడు ఉపేందర్, వైద్యులు ప్రియాంక, రాంబాబు, దయానంద్, రమేష్, శ్రవణ సంబంధ నిపుణులు అనిల్, సంతోష్, వెంకటేశం, ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు సురేష్, సమాజ ఆరోగ్య అధికారులు మౌనిక, దంత సాంకేతిక నిపుణుడు శ్రీనివాస్, భౌతిక చికిత్స నిపుణుడు సైదయ్య, సహాయక నర్సులు, ఇతర ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ లో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ కొవ్వొత్తుల ర్యాలీ

**(ఆత్మకూర్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆత్మకూర్ పోలీసు ఇన్‌స్పెక్టర్ బాబులాల్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పట్టణంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోచమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా పోలీస్ స్టేషన్ వరకు సాగింది. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలు, పోలీసు సిబ్బంది చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ బాబులాల్ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ,



శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టరేట్ ఎదుట ధర్నా.. డీఆర్వోకు వినతిపత్రం అందజేత

### నెలకు రూ.5 వేల గౌరవ వేతనం, క్వింటాలుకు రూ.300 కమీషన్ ఇవ్వాలని డిమాండ్

**నల్లగొండ, సెప్టెంబర్ 27 ( అన్వేషనేత్రం ):**

జిల్లాలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన రేషన్ డీలర్లు నల్లగొండ కలెక్టరేట్‌కు పాదయాత్రగా చేరుకుని కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)కు వినతిపత్రం అందజేసి, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు మాట్లాడుతూ, రేషన్ డీలర్లు చాలాకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, తమకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. నెలకు రూ.5 వేల గౌరవ వేతనం చెల్లించడంతోపాటు ప్రతి క్వింటాలు బియ్యానికి రూ.300 కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేసి రేషన్ డీలర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ దుకాణాల వరకు సరుకులను ఉచితంగా రవాణా చేసే సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న విధానాలను పరిశీలించి, తెలంగాణలోనూ రేషన్ డీలర్లకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదాముల నుంచి దుకాణాలకు సరఫరా చేసే బియ్యాన్ని ఖచ్చితమైన తూకంతో అందించాలని, తూకంలో వ్యత్యాసాలు లేకుండా పౌరసరఫరాల శాఖ అధికారులు పర్యవేక్షించాలని కోరారు. గత 20 నెలలుగా దొడ్డు బియ్యం నిల్వలు దుకాణాల్లో పేరుకుపోవడంతో డీలర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం నాయకులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రతి క్వింటాలు బియ్యంపై 10 శాతం తరుగు సడలింపు ఇవ్వాలని కోరారు. బియ్యం నిల్వలు, నాణ్యత, తూకం వంటి సమస్యల కారణంగా డీలర్లపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న డీలర్ల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని నాగరాజు కోరారు. తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా శాంతియుతంగా ధర్నా నిర్వహించి, డీఆర్వోకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే డీలర్లు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటూ, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు పగళ్ళ వెంకటేశ్వర్లు, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కొర్ర శంకర్ నాయక్, నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు పి. సత్తిరెడ్డి,డీలర్స్ సంఘం నాయకుడు బొల్ల వేణుగోపాల్ రావుతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు.





## దుర్గంపేట, దమ్మన్నపేటల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రచారం: బీఆర్ఎస్ దామెర మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ

**(దామెర - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)**

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా దామెర మండలం దుర్గంపేట, దమ్మన్నపేట గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో పట్టభద్రుల నమోదు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామెర మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గండు రామకృష్ణ (రాము) ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ జల వరప్రదాయిని, కల్పతరువు అయిన కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేస్తూ, రైతులకు నీళ్లు ఇస్తే కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోననే ఉద్దేశంతో నీళ్లను ఎత్తిపోయకుండా రాష్ట్రంలో పంటలను ఎండబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా నిరుద్యోగులు, రైతులు, పింఛన్లు పొందేవారు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలను దొంగ హామీలు, డిక్లరేషన్ల పేరుతో దారుణంగా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దుర్గంపేట, దమ్మన్నపేట బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, పాండవుల భిక్షపతి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) డైరెక్టర్ దుబాసి అనిల్, నాయకులు గండు దివాకర్, గండు నటరాజ్, దాసి శ్రవణ్, బండి రాజు, మోతే రాజకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ పైండ్ల శ్రీనివాస్, జన్ను మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## గూడేప్పాడ్ 1వ వార్డులో పారిశుధ్యం పడకేసింది.. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం!

?(గూడేప్పాడ్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

?గూడేప్పాడ్ గ్రామం 1వ వార్డులో పారిశుధ్య నిర్వహణ లోపించి మురుగు కాలువలు చెత్తాచెదారం, మురికినీటితో నిండిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువల్లో నీరు సాఫీగా సాగకపోవడంతో మురుగునీరు ఒకే చోట నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీనివల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి రకరకాల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వార్డు ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



?వర్షాలు పడితే మురుగునీరు రోడ్లపైకి చేరి పరిసరాలన్నీ మరింత అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు, పారిశుధ్య సిబ్బంది తక్షణమే స్పందించి కాలువల్లో ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేయాలని, మురుగునీరు నిలిచిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఆకుల శ్రీధర్

?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 27, 2026)

?ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పరకాల పట్టణానికి చెందిన ఆకుల శ్రీధర్ నియమితులయ్యారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ?ఈ సందర్భంగా ఆకుల శ్రీధర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, ఐక్యత, వృత్తిపరమైన అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని వెల్లడించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన అసోసియేషన్ జిల్లా నాయకులకు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీధర్ నియామకం పట్ల పలువురు ఫోటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట



# భారత క్రికెట్‌కు 'రో-కో' ఒక వరం పాకిస్థాన్ మాజీ పేసర్ సోహైల్ తన్వీర్

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టులో కొనసాగడం భారత క్రికెట్‌కు దొరికిన ఒక వరం అని పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ సోహైల్ తన్వీర్ ప్రశంసించాడు. వారిద్దరి అపార అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని, రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని వారి సేవలు అత్యంత కీలకమని అభిప్రాయపడ్డాడు. ఇటీవల ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ సోహైల్ తన్వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "విరాట్ కోహ్లీ గణాంకాలే అతని సత్తా ఏంటో చెబుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు అతను ఎన్నో మధురమైన జ్ఞాపకాలను అందించాడు. కోహ్లీ వీలైనంత ఎక్కువ కాలం ఆడటం భారత క్రికెట్‌కు నిజంగా ఒక వరం" అని ఆయన అన్నాడు. ఇదే విషయాన్ని రోహిత్ శర్మకు కూడా వర్తింపజేస్తూ, వయసును ప్రతికూలంగా చూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశాడు. 2024 జూన్ లో టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత కోహ్లీ, రోహిత్ పొట్టి ఫార్మాట్‌కు, 2025 మేలో టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరూ కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో తన్వీర్ మాట్లాడుతూ.. "సీనియర్ ఆటగాళ్లకు తమ ఆటను ఎలా నిర్వహించుకోవాలో బాగా తెలుసు. అదే సమయంలో వారు యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేయగలరు. రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్, లయను కాపాడుకోగలిగితే, అతను, కోహ్లీ ఇద్దరూ జట్టులో కొనసాగడం శుభపరిణామం" అని వివరించాడు. 39 ఏళ్ల రోహిత్ శర్మ ఇటీవలి కాలంలో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో 92, 101 పరుగులు సాధించాడు. అతను 2027 ప్రపంచకప్‌లో ఆడతాడా? లేదా? అనే చర్చ జరుగుతున్నప్పటికీ, ఫామ్, ఫిట్‌నెస్ ఉన్నంతవరకు వయసుతో సంబంధం లేదని తన్వీర్ నొక్కిచెప్పాడు. అనుభవజ్ఞులైన ఈ ఇద్దరు ఆటగాళ్ల మార్గదర్శకత్వంలో యువ జట్టు రాటుదేలుతుందని అభిప్రాయపడ్డాడు.

# భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా స్మృతి మంధాన

భారత మహిళ క్రికెట్? జట్టు కెప్టెన్?గా సీనియర్ ఓపెనర్ స్మృతి మంధాన నియమితులయ్యారు. భారత మహిళా క్రికెట్ జట్టు సారథ్యం నుంచి హర్మన్ ప్రీత్ కౌర్ వైదొలిగిన నేపథ్యంలో ఆమె స్థానంలో స్మృతి మంధానను కెప్టెన్‌గా నియమిస్తూ బీసీసీఐ మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా స్మృతి మంధానకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా శుభాకాంక్షలు తెలిపారు. భారత మహిళ క్రికెట్ జట్టులో అత్యంత అనుభవజ్ఞులైన క్రీడాకారిణుల్లో ఒకరైన మంధాన, 2013 నుంచి జాతీయ జట్టులో సభ్యురాలిగా కొనసాగుతూ ఈ బాధ్యతను చేపట్టారు. ఆమె గతంలో 18టీ20, లు, నాలుగు వన్డేలలో భారత జట్టుకు నాయకత్వం వహించారు. భారత జట్టుకు నాయకత్వం వహించే బాధ్యత తనకు అప్పగించడంపై స్మృతి మంధాన స్పందించారు. ఇది తనకు దక్కిన ప్రత్యేకమైన గౌరవంగా ఆమె పేర్కొన్నారు. తనకు వచ్చిన ఈ అవకాశం ఎంతో విలువైందిగా భావిస్తానని, అలాగే, తనకు మద్దతుగా నిలిచి నమ్మకం ఉంచిన బీసీసీఐ, సెలక్టర్లు, సహచర క్రికెటర్లకు స్మృతి కృతజ్ఞతలు తెలిపారు. భారత మహిళా క్రికెట్? జట్టును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. అదే సమయంలో గత కొన్నేళ్లుగా సారథ్యం వహించిన హర్మన్ ప్రీత్ సేవలను స్మృతి అభినందించారు. గొప్ప నిబద్ధతతో జట్టును ముందుకు నడిపించడంలో హర్మన్? కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ నెలలో జింబాబ్వేతో స్వదేశంలో జరిగే టీ20, వన్డే సిరీస్‌లకు స్మృతి మంధానను సారథిగా వ్యవహరించనున్నారు. టీ20ల్లో షెఫాలి వర్మ, వన్డేల్లో దీప్తి శర్మ వైస్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. అయితే, రెండు జట్లలోనూ హర్మన్‌ప్రీత్‌కు చోటు దక్కింది. రాయ్‌పూర్ వేదికగా ఈ నెల 16, 18, 20 తేదీల్లో టీ20 సిరీస్ జరుగనుంది. 23, 25, 28 తేదీల్లో వడోదర వన్డే సిరీస్‌కు ఆతిథ్యమివ్వనుంది. టీ20 జట్టులో ప్రతీకా రావల్‌కు చోటు దక్కలేదు. కానీ నికీ ప్రసాద్, మిన్ను మణి, అనుష్క శర్మ జింతిమని కలితాలను జట్టులోకి తీసుకున్నారు. వీరంతా ఆస్ట్రేలియా మహిళల జట్టుతో ఇటీవల జరిగిన సిరీస్‌లలో ఆడారు. ఇక, స్మృతి మంధాన విషయానికొస్తే, 29 ఏళ్ల మంధాన దేశవాళీ, ఫ్రాంచైజీ క్రికెట్‌లో నాయకురాలిగా గణనీయమైన విజయాన్ని సాధించారు. ముఖ్యంగా 2024, 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్?సీబీ) జట్టును 'ఉమెన్స్ ప్రీమియర్ లీగ్' (డబ్ల్యూపీఎల్?) టైటిల్స్ వైపు నడిపించడం ఇందులో చెప్పుకోదగ్గ విషయం. ఈ విజయాలే ఆమెకు భారత జట్టు పూర్తిస్థాయి నాయకత్వ బాధ్యతలు దక్కేలా చేయడంలో కీలక పాత్ర పోషించాయని చెప్పవచ్చు. మరోవైపు, స్మృతి మంధాన నియామకంపై మిథున్ మన్హాస్ అభినందనలు తెలిపారు. స్మృతిపై పూర్తి నమ్మకం ఉందని, ఆటపై ఆమెకు ఉన్న అనుభవం ఈ కొత్త బాధ్యతలో జట్టుకు ఎంతో మేలు చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్మృతి సమర్థవంతంగా కెప్టెన్సీ బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలరని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. స్మృతి సాధించిన విజయాని ఆయన ప్రస్తావించారు. "భారత జట్టుకు నాయకత్వం వహించడం ఒక కీలకమైన బాధ్యత, కానీ ఆ బాధ్యతను స్వీకరించే అనుభవం, స్వభావం స్మృతికి ఉన్నాయి. మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్‌గా ఆమె సాధించిన విజయం ఆమె నాయకత్వ లక్షణాలకు మరో నిదర్శనం" అని సైకియా తెలిపారు.





RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA




# . నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్

ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్ తో సబ్ స్క్రైబర్స్ ను ఎంగేజ్ చేస్తోన్న ఆహా ఓటీటీ ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ సిరీస్ ను మన ముందుకు తీసుకొస్తోంది. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రధాన పాత్రల్లో ఆహా ఒరిజినల్ నా వైఫ్ మిస్సింగ్ ఈ నెల 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళంలోనూ సబ్ స్క్రైబర్స్ కు అందుబాటులో ఉండనుంది. నా వైఫ్ మిస్సింగ్ సిరీస్ ను లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్ పై శివ కంఠంనేని నిర్మించారు. స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వం వహించారు. ఈ రోజు నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే -- పెద్దలు కుదిర్చిన సంబంధంతో వైవాహిక జీవితంలోకి అడుగుపెడతారు వరుణ్, శ్వేతా. వారి దాంపత్య జీవితం సంతోషంగా సాగుతూ ఉంటుంది. కానీ టీజర్ లో పెళ్లిచూపుల సమయంలోనే తను వర్జిన్ కాదు అని హీరోయిన్ చెప్పడంతో హీరో షాక్ కు గురైనట్లు చూపించారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో తన వైఫ్ మిస్ అయినట్లు వరుణ్ కంప్లైంట్ ఇవ్వడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. పెళ్లి చూపుల సమయంలో శ్వేత చెప్పింది నిజమేనా, ఆమె మిస్సింగ్ కు కారణాలు ఏంటి, వరుణ్ పోలీసుల సహాయంతో తన భార్య ఎక్కడుందో తెలుసుకోగలిగాడా అనే ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ఆకట్టుకుంటోంది. కొత్త బంగారు లోకం సినిమాతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ జంట.. ఇప్పుడు మరోసారి వెండితెరపై కలిసి కనిపించేందుకు సిద్ధమవుతోంది. కొత్త బంగారు లోకంలో వీరిద్దరి కెమిస్ట్రీ అప్పట్లో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా యువతకు ఈ జోడీ బాగా కనెక్ట్ కావడంతో, వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్‌లకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి ఒకే సినిమాలో కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.




# రితేశ్ దేశ్‌ముఖ్ టాలీవుడ్ అరంగేట్రం

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన ప్రతిష్ఠాత్మక చిత్రం చఖీంఖూ23 కోసం హీరోగా, దర్శకుడిగా రెండు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈ సినిమాను శరవేగంగా తెరకెక్కిస్తున్నారు. రామ్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై నిర్మాత కృష్ణ పోతినేని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. బాలీవుడ్‌లో విభిన్నమైన పాత్రలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న రితేశ్ దేశ్‌ముఖ్ చఖీంఖూ23తో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టబోతున్నారు. 'ఏక్ విలన్', 'రైడ్ 2'తో పాటు ఇటీవల బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'రాజా శివాజీ' వంటి చిత్రాల్లో అద్భుతంగా నటించి ప్రేక్షకులని అలరించారు. చఖీంఖూ23 కోసం రామ్ పోతినేని ఈ కథకు, తొలిసారిగా తెరకెక్కిస్తున్న నియో-నాయర్ వరల్డ్ కి మరింత బలాన్ని చేకూర్చేలా నటీనటులు, సాంకేతిక బృందాన్ని ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేస్తున్నారు. ఇప్పుడు రితేశ్ దేశ్‌ముఖ్ వంటి నటుడిని కీలక పాత్ర కోసం తీసుకోవడం ఈ ప్రాజెక్ట్‌ను ఎంత ప్రత్యేకంగా రూపొందిస్తున్నారో తెలియజేస్తోంది.సినిమా కథతో పాటు తన పాత్ర కూడా నచ్చడంతో రితేశ్ దేశ్‌ముఖ్ వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు అంగీకారం తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్‌లో ఆయన పాల్గొన్నారు. చిత్ర బృందం తాజాగా షూటింగ్ లొకేషన్‌లో తీసిన వీడియోను విడుదల చేసింది. సినిమాలోని భారీ సెట్‌ను ఈ వీడియోలో చూపించారు. వీడియోలో రితేశ్ దేశ్‌ముఖ్ సెట్‌లోకి అడుగుపెడుతున్న దృశ్యాలు కనిపిస్తాయి. అక్కడ హీరో, దర్శకుడు రామ్ పోతినేని ఆయనకు ఆత్మీయంగా హగ్ ఇచ్చి స్వాగతం పలికారు. ఈ బీటీఎస్ వీడియో ప్రస్తుతం సినిమా అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్నారు. మరికొందరు ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జాతీయ అవార్డు గ్రహీత సినిమాటోగ్రాఫర్ తిరునవుక్కరసు ( తిరు) ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. పీటర్ హెయిన్, విక్రమ్ మోర్, కెవిన్ యాక్షన్ సన్నివేశాలను రూపొందిస్తున్నారు.బలమైన సాంకేతిక బృందం, భారీ నిర్మాణ విలువలు రామ్ పోతినేని విజన్‌కు తోడవడంతో చఖీంఖూ23 ఒక ప్రత్యేకమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటోంది.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434